ఆంధ్రభూమి

8-4-1962 ఆదివారం

వివిధ వ్యాసావళి

దెబ్బలాట - నవ్వులాట

"కలకత్తా మైల్ ఎంతకండి ?"

"మామోలు టైమ్‌కీ. లేట్ లేదు లెండి...."

"అరె! నోటీసీ బోర్డుమీద వన్ అవర్ లేటు వ్రాసారు...."

"ఆ.... అదో పెద్ద లేటా, ఈ కాలం ఒక గంట లేటుగ రావడం సరిగా టైమ్‌కి వచ్చినట్లే.... ఒక గంట లేటు అలాటాయి పరిపాటాయి పోయింది కూడ" అంటు బుగ్గ మీసాలు సవరించుకుంటు రైళ్ళ రాకపోకలను గూర్చి నిరాశంగా విమర్శించడం ప్రారంభించాడు. ఒక ప్రముఖ వర్తక మహాశయుడు.... మానవ నైజం చాల విచిత్రంగా ఉంటుంది. బాగ తెలుసున్న విషయాలలోనే ఏమీ తెలియనట్లు నటిస్తూ బహు కుతూహలంతో ప్రశ్నలు వేస్తూ ఉంటాం. మటి ఆ కపట నటన ఎందుకో ?.... కాళీగ గోర్లు గిల్లుకుంటు కూర్చోడం యిష్టం లేక ప్రక్కవారితో బాతాఖానీ ప్రారంభించాలన్న ఉద్దేశంతో కలకత్తా మైల్ (వన్ అవర్ లేటు అని తెలిసి గూడ) గురించి అడిగాను. కదిపితే చాలు కందిరీగ తుట్టలా బాగే అతను, తెలుసుండి అడుగుతున్నానని గుర్తించలేదు. లేక పెద్ద మనిషి తరహాగా అడగడం వలన అంతగ ఆ విషయం గురించి ఆ చోకి లాగడం మంచిది కాదమ కున్నాడేమో !....

"మీ రెందాక వెడతారు ? తన ఉపన్యాసానికి మధ్యలో బ్రేక్ వేసి ప్రశ్నించాడు.

"నేను కలకత్తా వెడతా"

"మటి ఖురదు రోడ్డుకే తీసుకున్నారా టికెట్టు"

"అదా, అక్కడ మా రెలెటివ్స్ ఉన్నారు: ఒక మజిలీ చేద్దామని...."

"బాగుంది.... కలకత్తాకు ! ఏం పని మీద ?"

"ఇంటర్వ్యూకి ...." అన్నాను నిరుత్సాహంగా, అదే కనక నా మొదటి పారి. ఇంటర్వ్యూ అయితే చాల హుషారుగా చెప్పి ఉండేవాణ్ణేమో ! అది నా ఆరో ఇంటర్వ్యూ. అవడం మూలంగా అంత నిరుత్సాహంగా జవాబుఇచ్చాను

"ఓహో ! ఉద్యోగం కోసం.... మన దేశములో నిరుద్యోగ సమస్య బాగ ప్రబలి పోతోంది. అందులోను వారి వారాల వారు అన్నట్లు పరిభుత్వ విధానం ఉత్తరాయణ, దక్షిణాయణాల మీద (రికమండేషన్లు, లంచాలు) నడుస్తోంది మో ఉద్యోగాలు దొరకడం చాల గడ్డుగా ఉన్నాయి. అయినా చదువుకునే వారికి బుద్ధి లేదు. ఏం ? చేద్దామని ఈ ఎం. ఏ లు. బి. ఏ లు ప్యాస్ అవడం. అనవసరమైన చదువులు చదవడం. ఉద్యోగాలు దొరకలేదని ఏడవడం ఏం స్వేచ్ఛంగా జీవించడానికి ఎందుకు ప్రయత్నం చేయకూడదు. అసలు ఇండిపెండెన్సు స్పిరిట్ లేదు...." అంటు ప్రస్తుత ప్రభుత్వ విధానాన్ని. చదువులను, విద్యార్థులను ఒక్కొక్కరినే విమర్శించడం ప్రారంభించాడు. నాకు అతని వాగ్ధోరణి భోరనిపిస్తోంది. అయితే మటి వినక తప్పదు. కాదాలని కదిపేనాయె ! ఆలాగే బాధగ అవదం మ్రింగినట్లుగ ఆ ఉపన్యాసాన్ని వింటు మధ్య మధ్య బాధగ ముసుగుతు (అదే ఊరి కొట్టుడం....) ఉన్నాను.

"ఏమండోయ్ మైల్ వస్తోంది...." అన్న అమృతపు చినుకులు ప్లాట్ ఫారం మీద ఎవరో చిలకరించారు. అంతా ఆతృతగా రైలు పట్టాలకేసి చూసారు. దూరంలో బండి అరపు వినిపించింది. ప్రయాణికుల మొహాలు విప్పారాయి

ఆ వ్యాపారస్థుడు కూడ తన లెదర్ సూట్ కేసును పట్టుకుని "రండి ప్లాట్ ఫారం మీదకు పోదాం. ఇది టైనమిక్ ఎలా కచా ! ప్రతి చిన్న విషయంలోను కాంపిటేషన్ .... మీరు చాల దూరం ప్రయాణం పెట్టుకున్నారు. కనీసం సెకండ్ క్లాస్ టికెట్ అయినా తీసుకో లేక పోయారా...." అన్నాడు.

"ఆ.... ఇక్కడికే గూడ ప్రజ్వలయింది.... ఇంక సెకండ్ క్లాసు కూడానా.... దూర ప్రయాణీకులకు స్లీపింగ్ కోచ్ ఉండనే ఉందిగా.."

"అవును.... స్లీపింగ్ కోచ్ ఉంది టైమ్ హాండ్రడ్ మైల్సులేట్ వారు అందులో ట్రావెల్ చేయవచ్చు...."

"ఇంతకీ మీ రెక్కడికి ?.."

"అబ్బే ఇక్కడికే అనకాపల్లి...."

ఇంతలో మైల్ పెద్ద చప్పుడు చేసుకుంటు వచ్చింది అది నర్సిపట్నం (రోడ్డు) స్టేషన్. అందులో మైల్ బహు స్వల్పకాలం ఆగుతుంది కంగారు కంగారుగా నేను స్లీపింగ్ కోచ్ ను ఎక్కాను.... అందులో అన్ని బర్తులు మీద బ్యాసంబర్లు పడుకుని ఉన్నారు. చుట్టూ కలయజూసాను. అంతా నిశ్శబ్దంగా ఉంది దూరంగా కంపార్ట్ మెంటు గేటును ఆనుకుని టి టి. వి కాబోలు నిలబడి ప్లాట్ ఫారమ్ వైపు చూస్తున్నాడు ఒకసారి పెంటు జేబు తడుము కున్నాను. వాదగ్గర టికెట్టు ఉంది అని మరోసారి నిర్ధారణ చేసుకుని 'మరేం పరవాలేదు' అని నాకు నేనే ధైర్యం చెప్పుకున్నాను. బర్తీలు ఏవీ ఖాళీ లేకపోవడం మూలంగ నా బెడ్డింగ్‌ని ఒక వారగ ఉంచి విండో దగ్గర నిలబడి బయటకు చూస్తున్నాను.... బంయ్ మని అరచి బయలుదేరింది మైలు....

కిటికీ దగ్గర నిలబడి వికృతి రమణీయతను తిలకిస్తున్నాను మైల్ తో ల

కథానిక

పాట పాడుతూ వరుగులు తీస్తోంది. ఉయ్యాలలోని పసిపాపలలా ప్యాసింజర్లు అందఱూ నిద్రపోతున్నారు. అదిసంధ్యా సమయం. చిన్న పిల్లగాలి వీస్తోంది చెట్లు, పుట్టలు, చేలు మొదలయిన వాటిని దాటుకుంటు రదదద శబ్దం చేస్తూ మైలు పోతోంది, పాలిగావు పిల్లలు కొంటెగ మాపైపు చూసి వెక్కిరిస్తున్నారు. పిడకలు, పుల్లలను ఏరుకొని పోతూన్న పల్లెపడుచులు....వగల్లా కష్టపడిన శ్రమజీవులు పొలం గట్లు మీద గృహాన్ముఖులవుతున్నారు. ఆ రమణీయ ప్రకృతి సౌందర్యాన్ని. సుందర సంధ్యావేళనన్ని వేళాలని చూస్తు ఆహ్లాదకరంగా నిలబడ్డాను.

"టికెట్ ప్లీజ్!" అన్న పిలుపు విని వెను తిరిగి చూసాను. స్లీపింగ్ కోచ్ కండక్టర్ నా వెనుకనే నిలబడి టికట్ అడుగుతున్నాడు. నాకేం భయం కనుకనా. అతి గ్రేస్‌గా తీసి టికెట్ అందించాను.

అతడు ఒకసారి టికెట్‌ను పరిశుగ చూసి "స్లీపింగ్ కోచ్ టికట్ ఇయ్యండి" అని అడిగాడు.

"ఎందుకని?"

"ఎందుకనా!.... దీన్ని స్లీపింగ్ కోచ్ అంటారు"

"అవును ఆ విషయం నాకు తెలుసు అందుకనే ఎక్కాను. ఎబౌ ఫైవ్ హండ్రడ్ మైల్సు ట్రావెల్ చేసేవారు ఇందులో ఎక్కవచ్చు...."

"కాని మీరు ఎక్కడానికి వీలు లేదు...."

"ఏం?.... ఎందుకు అని. ఎ రూల్ ఈజ్ ఎరూల్ ఫర్ ఒక విండ్ ఆల్ మీకో రూలు నాకో రూలు రైల్వే ప్రభుత్వం తయారు జేయలేదు...."

రచన ;

గౌరీ శంకర్

చాల కోపంగాను రోషంగాను అన్నాను.

"కోపడకండి....మీరు పొరబడి ఉంటారు...."

"ఏంటయ్యా పొరపాటు .... నేను మునుపూ ముందు రైల్వే ప్రయాణం చేయక పోలేదు. నీదబాయింపుకు లోబడడానికి నేనేం అమాయకుణ్ణికాదు...."

"మిస్టర్ !...." చాలా కోపంతో సీరియస్‌గా అన్నాడు" ఒకసారి టికెట్ చూసి మాట్లాడండి...."

"ఎందుకు చూడడం .... నర్సీపట్నం ఎ. ఎస్. ఎమ్. వ్రాసిఇచ్చాడు కురదరోడ్డుకు టికెట్టు అది. టికెట్లు లేనపుడు వాళ్ళే ఇస్తారు.....అందులో ఆ కేపణ ఏముంది?....

"అదికాదు మిస్టర్ నర్సీపట్నం ఖుర్దారోడ్డుల మధ్య దూరం ఎంత?

"ఎంత? .... అందులో వ్రాసివుంది టైమ్ హాండ్రెడ్ ఒన్ మైల్స్ అని...."

"ఒకసారి చూడండి...."

"చూడక్కర లేదు. అనుమానంగా ఉంటే మీరేపదిసార్లు చూసుకోండి...."

"టైమ్ హాండ్రెడ్ కిలోమీటర్స్ అని వ్రాసిఉంది. మీరు అంకలా కలబడి పోకండి మైల్స్ సిస్టంపోయి మెట్రిక్ సిస్టం వచ్చింది...." "ఆ!"

"....అందుకని మీరీ కంపార్టుమెంటులో ఎక్కకూడదు. అదీకాక మీద బర్తు గట్టిగా అరిచి పరుగు ప్రారంభించింది. ప్రయాణికులు చచ్చినా బ్రతికినా దానికేం అవసరం లేదు. నిర్ణీతకాలంలో ఎదరస్టేషన్ చేరుకోవడమే దాని ముఖ్యోద్దేశం. అగవలసిన స్టేషన్‌లలో ఆగుతూ మిగిలిన స్టేషన్‌లలో పరుగులు తీస్తూ దూసుకుపోతుంది. క్రమేపి చీకటి ఆవహించింది, పగటి వెలుగులో పాలే ఒక్కొక్క తెలుగు స్టేషను నిండుకున్నాయి. క్రమేపి బరిస్సా రాష్ట్రంలోని స్టేషను విద్యుత్ శాంతితో బాటు ప్రత్యక్షమయ్యాయి. ప్రొత్త పాతసందులో వడ్డీవ్యాపారస్థులు ధనం సంపాదించే విధంగా దిగేవారు ఎక్కేవారు మధ్య కుక్కులాటలో ఒక్కసీటును కూర్చోడానికి సంపాదించుకున్నాను. ఆ సీటులో కూర్చొని బలవంతం మీద నిద్ర ఆపుకుంటు ప్రయాణం చేస్తున్నాను....

బరంపురం స్టేషన్‌లో ట్రైన్ ఆగింది. దిగేవారు దిగేరు, ఎక్కేవారు ఎక్కేరు, నేనుమాత్రం అలా ప్లాట్ ఫారంలోకి చూస్తూ కూర్చున్నాను. అప్పటికే నాకంపార్టుమెంటులో తెలుగు మొహాలు అదృశ్య మయ్యాయి, కంపార్టుమెంటు అంతా వడ్డి, బెంగాళీ కన్నడం నారితో నిండివుంది. అందులో నేను ఒక్కణ్ణే తెలుగువాణ్ణి. సాటివారిని చూస్తే చీదరించుకునే నాకు, సాయంగా ఒక తెలుగువాడు ఉంటే బాగుండు ననిపించింది. ఇది స్వార్థ మోపరార్థ మో నాకు తెలియదు.

నాకు ఎదురుగా బెర్తు మీద ఒక బెంగాళీ బాబు పడుకుని ఉన్నాడు అతడు తిరుపతినుండి వస్తున్నాడు గామోసు. నున్నగా చలిమిడి ముద్దలా ఉందాతనిగుండు. పాపంబాగ అలసిపోయాడు కాబోలు ఏగొడవ పటించుకోకుండగుట్టుపెట్టినిద్రపోతున్నాడు .... కంపార్ట్‌మెంటు చాలా రష్ ఉంది. చాలామందినిలబడిఉన్నారు కూడ. ఇక రెండు నిమిషాలలో బండి కదులుతుందనగా కంగారుగ పరుగెత్తుకుంటు ఒక పడీ సోదరుడు మా కంపార్టు మెంటులోకి దూరాడు అనకి నెత్తి మీద ఒక ట్రంక్ ఉంది. బండిలోని వారి సందరినీ ఒక్క తోపుతో లోపలకు నెట్టి తానుకూడ లోపలికి ఎక్కాడు. అతని జబర్దస్తీ పద్దతికి ఆశ్చర్యపోయి చూస్తు కూర్చున్నారు.

ఎరుపైన ట్రంక్ నెత్తిమీద ఉండడం వలన కాబోలు అరడు అందరిగీ కొరలాడుతూ చూస్తున్నాడు. నెత్తిమండిపోతుంది. ఎవరు ఆదుకోరు ఎక్కువ ఉయినా పోటుపొటికితే ట్రంక్ దించి రెస్ట్ తీసుకోవచ్చునన్న దృష్టిలో చుట్టు గలయ జూచాడు. అవనిదృష్టి నారు ఎదురుగా నున్న అప్పర్ బెర్తుమీద పిరపోతున్న బెంగాళీబాబు మీద పడింది. అందర్నీ తోసుకుంటు వచ్చి అతన్ని తట్టి లేపాడు కాని బెంగాళీ బాబు లేవలేదు. ఒక నిముషం మాలోచించి ఆ వడ్డీ సోదరుడు బెంగాళీబాబు గుండు (తలకు చెరువగా ట్రంక్ ఉంచాడు. కొంచెమే స్థలము ఉండడము మూలంగ బ్రంక్ పరిగా రెస్ట్ అవలేదు. పడి పడకుండా నిలబడి ఉండంతే)

ట్రయిన్ ఎక్కి పని ఒయలు

(మిగతా 4వ పేజీలో)



హిందుస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారంలో తయారైన వస్తువులు నాణ్యం విషయంలో ప్రపంచంలోని ఏ ఇతరదేశంలో తయారైనవస్తువులకూ తీసిపోవు. ఆ కర్మాగారం లోని ఏక దృశ్యాన్ని పై చిత్రంలో చూడవచ్చు

భారతదేశంలో అందులకు విద్య

ప్రస్తుతం మనదేశంలో కొనసాగుతున్న అతి ముఖ్యమైన సంక్షేమ సర్వీసులో అంధుల సంక్షేమ సర్వీసు ఒకటి. ఇది గురుతరమైన కార్యక్రమం. రెండు మిలియన్ల మందికి విద్య బోధించి,శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించవలసి ఉన్నది ఇటీవలవరకు బహుకొద్దిమందిమాత్రమే విద్యాసౌకర్యం కలిగింది. ఇంకా కొద్దిమంది. అంధులకు మాత్రమే స్వయం శక్తిపై ఆధారపడగలమన్న విశ్వాసం, సంతృప్తి కలిగింది.

మన దేశంలో అంధుల సంక్షేమ కార్యక్రమం క్రొత్తదేమీ కాదు మొట్ట మొదటి అంధుల పాఠశాల 1890 లో నెలకొల్పబడింది. అటుతర్వాత మన దేశం అంతటా అక్కడక్కడ అనేక పాఠశాలలు బయల్దేరాయి. 1944లో మొత్తం 1 212 మంది విద్యార్థులతో 92 పాఠశాలలున్నాయి. అవి పూర్తి శక్తితో పనిచెయ్యలేక పొయ్యాయి, 1944లో ఆ పాఠశాలలో 1059 సీట్లు ఖాళీగా ఉన్నాయి. దీనినిబట్టి వాటికి తగిన ప్రచారం లేదని చెప్పవచ్చును. ఇందుకు కారణం లేకపోలేదు. ఆ పాఠశాలలో అంధులచేసే పనిని ప్రజలు ఆమోదించక పోవడం ఒక కారణం. అంతేకాక ఆత్మ గౌరవం కలతల్లి తండ్రులు తమ బిడ్డలను శరణాలయానికి పంప ఇష్టపడరు. మంచి భవిష్యత్తు కల్పించని సంస్థకు పంపడానికి సిద్ధపడతారు

ప్రభుత్వం శ్రద్ధ

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అంధుల సంక్షేమం విషయమై కేంద్రప్రభుత్వం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధవహిస్తున్నాయి.మరే ఇతర శక్తి లాగానే అంధులకు కూడా విద్య బోధించి, శిక్షణయిచ్చి, ఉద్యోగవకాశాలు కల్పించి ఆత్మగౌరవంకల పౌరుడుగా తయారు చెయవలసిందేనని భారత ప్రభుత్వం భావిస్తుంది.

విదేశాలలో అంధులకు విద్యా ఎలా బోధిస్తున్నారో పరిశీలించె నిమిత్తం అనేకమంది విద్యావేత్తలను ప్రభుత్వం విదేశాలకు పంపించింది. అంధులకు విద్యాభివృద్ధిని మార్గోపాయలను కనుగొనడానికి 1955 లో ముస్సోరీలో ఒక గోష్ఠి ఏర్పాటుచేశారు. ఈ గోష్ఠికి దేశంలో ఉన్న అన్ని అంధుల పాఠశాలలకు ప్రాతినిధ్యం కల్పించారు. ఈ గోష్ఠిలో అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమస్య పరిష్కారానికై సంబంధించిన వ్యక్తులు పునరాలోచన చెయ్యడానికి ప్రోత్సాహం కలిగింది. క్రొత్త అదర్శాలు వారిని మరింత ప్రోత్సహించాయి. మామూలు పిల్లల పాఠశాలల లక్ష్యాలు ఆదర్శాలలో విలైతే దాదాపు అటువంటి లక్ష్యాలు ఆదర్శాలలో దేశంలో అంధులకు విద్య బోధించి సుశిక్షితులచేసే అవకాశాలను గురించిగోష్ఠిలో చర్చించారు. పాత శరణాలయాల స్థానే పాఠశాలలు ఏర్పాటుచేయడానికి సిఫార్సు చేయడం జరిగింది. అప్పటినుంచి భారత ప్రభుత్వం ప్రస్తుతంఉన్న పాఠశాలలను అభివృద్ధి పరచడానికీ, క్రొత్తవి నెలకొల్పడానికి ఉచ్చంద సంస్థలకు ప్రభుత్వంఉదారతగా అనేక సహాయాలు చేస్తూ వచ్చింది.

రచన ;

శ్రీ బి. ఎ. నందగోహార్

అందుల శక్తి సామర్థ్యాలు

ఒక్కచూపు విషయంలో తప్ప అంధ బాలలు ఇతర పిల్లలతోపాటు సమానమే. అంధ బాలలకు స్పర్శజ్ఞానం, శ్రవణం మొదలైనవన్నీ మామూలు బిడ్డలకు మల్లీనే ఉంటుంది. మాటలు ఇతర పిల్లలకు ఉండే తెలివితేటలు గుడ్డి పిల్లలకూ ఉంటాయి. మామూలు పిల్లలకుండే శక్తిసామర్థ్యాలు, ఆదర్శాలే వీళ్లకూ ఉంటాయి. ఉన్న భేధమల్లా ఒక ఆంధత్వం ఒక్కటే, కాని పాపం గుడ్డి పిల్ల సంఘానికి దూరంగా తొలగి, ఇతరుల దయాదాక్షిణ్యాలపై ప్రతకవలసిందేనని భావించే పరిస్థితి ఏర్పండింది. కాని వాస్తవానికి అటువంటి విపత్తేమి లేదు. చూపు లేకపోయినా ఇతర శారీరక శక్తుల మూలంగా అంధబాలలలో ఎక్కువమంది జీవనోపాధి సంపాదించుకోవానికి తగినజ్ఞానం సంపాదించుకోగలరు. అల్లా పని పద్ధతులు నేర్చుకొని తగిన జ్ఞానం సంపాదించి పెద్దవారయ్యాక గౌరవప్రదమైన జీవితాలు గడుపవచ్చును. అంధబాలలకు కావలసినదల్లా ఒక్కటే. తాముకంటిలో చూడలేని ప్రపంచాన్ని గురించి యితర విధంగా విస్మరించడమే. బోధపరచడమే. ఇందుకోసరం విద్యాబోధకుని లేదా యజమానియొక్క ఆలోచనా శక్తి, సానుభూతి రేకెత్తించవలసి ఉన్నది. ఏ విషయమైనప్పటికీ శ్రవణం, స్పర్శ. భాషన మొదలైనవాటి ద్వారా తెలుసుకోనేటట్లు చేయగలిగితే ఇక అప్పుడు గుడ్డిపిల్ల చూపు ఉన్న పిల్లతో సరిసమానం

చూపరుల వ్యక్తికి వస్తువులను ముఖ్యంగా చూచి గుర్తించడానికి శిక్షణ ఇస్తే గ్రుడ్డివానికి అన్ని వస్తువులను వాటి స్వరూపం, బరువు వాసన మొదలైన వాటి మూలంగా గుర్తించడానికి శిక్షణ లివ్వాలి. ఆధునిక అంధ పాఠశాలలకు ఈ సిద్ధాంతము ప్రాతివతికగా ఉంటున్నది.

అంధులకోసరమై లూయీస్ బ్రైయిరీ గుబ్బలు గుబ్బలుగా ఉండే లిపిని రూపొందించారు ఈ లిపికి బ్రైగ్రిలిపి అని పేరు వచ్చింది. దీని మూలంగా గ్రుడ్డివారు చదువును. ప్రాయను నేర్చుకుంటారు. భారత ప్రభుత్వం సహాయంతో ఇందులో ఉన్న వివిధ పద్ధతులను కలిపి భారత భాషలన్నింటిని ఉపయోగించే క్రొత్తపద్ధతి రూపొందించడం జరిగింది ఈ పద్ధతి లిపిని భారతి బ్రైగ్రిలి అంటారు.

అదే విధంగా బ్లైలర్ ప్రణాళిక అనే ఒక చిన్న లోహపరికరం సహాయంతో అంధులకు లెక్కలు బోధించవచ్చును ఈ ప్రేమల సహాయంతో ఇప్పుడు గుడ్డివారు కూడికలు, తీసివేతలు మొదలైన లెక్కలన్నీ చేస్తున్నారు

పిల్లలు చదువుకోవలసిన తెలివయస్సులో ఉండగానే వారికి చదువు నేర్పి మంచి శిక్షణ ఇవ్వాలి. ఇది గుడ్డిపిల్లల విషయంలో మరీ ముఖ్యం. అందుకు పాఠశాలలన్నింటిలోను ఉచితంగా విద్య చెప్తున్నారు. అటువంటి పాఠశాలలో ఉచితంగా వసతి సౌకర్యం, భోజన సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. ఇన్ని సౌకర్యాలున్నాయని దేశంలో చాల మందికి తెలియదు. అందువల్లనే అంధ బాలల తల్లిదండ్రులంతో చాలమంది తమ బిడ్డలకు చదువుకోసే కాలమంతా వృథాగాపాడు చేస్తారు. వాళ్లు ఎంత ముందుగా పాఠశాలలో చేరితే అంత మంచిది. వాళ్లు అలస్యం చేసిన కొద్దీ ఉపాధ్యాయుల పని కష్టమవుతుంది.

సముద్రంలోంచి ఇనుము

నల్లసముద్రం కాక సాసీతీరాల్లోని అది గుండ్రగాఉన్న స్వచ్ఛమైన ఇనుము. అనగా నల్ల సముద్రగర్భంలో ముడి ఇనుము ఉన్నదని దీని అర్థమా ? నాకు వెంటనే భ్రమనివారణ అయింది. అలాంటిదేమీలేదు.

ఐతే యీ నల్లయినుక యెక్కడి నుండి వస్తున్నట్టు ? "పర్వతాల్లోంచి యిక్కడికి కొట్టుకు వచ్చింది" అని విజ్ఞాన శాస్త్రవేత్తలు వివరించారు

సముద్రంలోకి నదులద్వారా కొట్టుకొని వచ్చే ఇసుకలోని క్వార్ట్జ్, హార్న్‌బ్లెండీ, ఫెల్‌స్పార్ రేణువులు తీరంలోనే ఉండిపోతాయి. కాని అయస్కాంతపు ముడిఇనుము రేణువులు ఇంకా లోపలికి కొట్టుకొని పోతాయి. తుఫానులు వచ్చినప్పుడు అవి మళ్ళీ తీరానికి కొట్టుకొని వచ్చి భూమిమీద యే! పొంతంలో ముడియినుము ఉన్నదో అరా తెలుపుతాయి

ఇలా తెలిసిన అరాలనుబట్టి తప్పకాలు జరుపగా 600 అడుగుల్లోపలే 70 శాతం ఇనుము ఉన్న పంచిరకం ముడి ఇనుము నిధులుఉన్నట్టు తేలింది. 1,500 అడుగులలోతున కూడా యీ ముడి ఇనుము ఉన్నది.

దీనిని త్రవ్వితియటం లాభకరం మేనా? ఈనిధులు చాలా విస్తీర్ణంలో ఉన్నాయి. హాటిని బయటికి డీసినట్లయితే ట్రాన్స్ కకేషియా పరిశ్రమకు చాలా సంవత్సరాల వరకు కావలసిన ముడి ఇనుము లభిస్తుంది.

రచన ;

జార్జ్ బ్లాక్

యెక్కువగా తీరానికి వస్తుంది. ఒక్కొక్క సారి యీ నల్లయినుక అడుగు మందాన కూడా యేర్పడుతుంది.

సరంమండి సముద్రంలోకి ఒక అరమైలు దూరం వరకు వెళ్ళినట్లయితే అక్కడ సముద్ర గర్భంలో యీ రకం ఇనుక చాలా కనబడుతుంది. అక్కడి సముద్రంలోతు 12-16 అడుగులకు మించి ఉండదు. లోపల అంతా నల్లటి ముసుగు కప్పినట్టు ఉంటుంది.

ఇనప 'ఇసుక'

నల్లసముద్రంలో లభించే యీ నల్ల ఇసుక సాకు ముడిలోహ విజ్ఞాన సంస్థ ప్రయోగ శాలలో చూపించబడింది.

రష్యా, అమెరికాలలో రెండు విభిన్న వ్యవసాయ పద్ధతులు

కమ్యూనిజం అంటే అన్నీ పుష్కలంగాలభించే సమాజమన్నమాట. కాని యిలాంటి పుష్కలత్వం ఆకాశంనుండి ఊడిపడేదిమాత్రంకాదు. మానవుడు కృషిచేసి దానినిసాధించుకోవాలి. ఇందుకొనుము వ్యవసాయాభివృద్ధి ప్రధానం. ఎందువల్లనంటే ఆహారవస్తువులు సమృద్ధిగా లభించటం దానిపైననే ఆధారపడి ఉంటుంది. అంతేకాదు. పరిశ్రమలకు కావలసిన ముడిసరుకుల విషయంకూడా దీనిపైననే ఆధారపడిఉంటుంది. అందువల్లనే సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ, దాని కేంద్ర కమిటీ యీ విషయానికి అంత ప్రాముఖ్యాన్ని యిస్తున్నాయి.

ఇటీవల జరిగిన సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్లినరీ సమావేశంలో కేంద్ర కమిటీ ప్రథమ కార్యదర్శి ఎస్. ఎస్. కృశ్చేవ్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సమిష్టి కృషి వల్ల కలిగే మహత్తర లాభాల గురించి, పెట్టుబడిదారీ విధానంతో జరిగే శాంతియుత ఆర్థిక

రచన ;

వి. స్కోల్యన్స్కి

పోటీలో యీ వ్యవసాయ పద్ధతి వల్ల యేర్పడుతున్న మహత్తరావకాశాల గురించి నొక్కి చెప్పారు.

సోవియట్ వ్యవసాయం- వాస్తవాలు కల్పనలు

సమిష్టి ప్రభుత్వ వ్యవసాయ పద్ధతులవల్ల రైతులకు ఆర్థిక ప్రోత్సాహం వుండదు గాబట్టి గ్రామీణ ప్రాంతాల్లో సోషలిజం విజయాన్ని పాందజాలదని పాశ్చాత్య రాజ్యాల సిద్ధాంత వేత్తలు ప్రచారం చేస్తూ ఉంటారు. కాని వాస్తవ విషయాలు తెలియజేసేదేమిటి ? విప్లవానికి పూర్వం కొయ్య నాగళ్ళ దేశం అంటూ పిలవబడుతూ ఉండిన రష్యా కేవలం సోషలిస్టా సమిష్టీకరణ ఫలితంగానే వ్యవసాయరంగంలో బ్రహ్మాండమైనవి జయాలను సాధించగలిగిందనీ, ప్రధాన పెట్టుబడిదారు దేశమైన అమెరికాను ఉత్పత్తి విషయంలో అధిగమించ బోతున్నదనీ వాస్తవ విషయాలు చాటుతున్నాయి. గత కొలది సంవత్సరాల్లో సోవియట్ దేశ ఆర్థికాభివృద్ధి అమెరికాలోకంటే 8,5 రేట్లు అధికంగా జరుగుతున్నది. ఉదాహరణకు, గోధుమలు, పాలు మొదలైన వాటి విషయంలో సోవియట్ దేశం అమెరికాను అప్పుడే అధిగమించి పోయింది.

సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ యిచ్చిన ప్రోత్సాహం ఫలితంగానే వ్యవసాయ రంగంలో యింతటి అభివృద్ధి సాధ్యమయిందని వేరే చెప్పనక్కరలేదు. ప్రభుత్వ సమిష్టి వ్యవసాయార్థిక పరిస్థితి, వ్యవసాయ రంగం యొక్క క్రామికోత్పాదనా యెంతగా అభివృద్ధి చెందితే రైతుల అవసరాలు అంత యెక్కువగా తీరుతాయి. డబ్బు, వస్తువులు అంత యెక్కువగా లభిస్తాయి. సోషలిస్టు వ్యవస్థ భౌతిక ప్రోత్సాహాన్నే గాక, నైతిక ప్రోత్సాహాన్ని కూడా కల్పిస్తుంది, ఇది పెట్టుబడి దారీ విధానానికి అసాధ్యమైన విషయం. వ్యవసాయోత్పత్తిని పెంపొంద జేయటానికి దేశపరివ్యాప్తంగా జరుగుతున్న సోషలిస్టు పోటీలో యీ నైతిక ప్రోత్సాహం వ్యక్తమవుతుంది.

అమెరికన్ వ్యవసాయ పద్ధతి.

అమెరికాలో అమలులోఉన్న పెట్టుబడి దారీ వ్యవసాయ విధానం సోవియట్ వ్యవసాయ విధానానికి పూర్తిగా భిన్నమైనది. గత యెనిమిది సంవత్సరాల్లోనే అమెరికాలో లక్షలకొలది చిన్న రైతులు నాశనమైపోయారు నిరుద్యోగులై పోయి, తిండికి మాడుతున్నారు. ఈ పరిస్థితియిలో ఉండీగా, వ్యవసాయోత్పత్తి అధికమై పోతున్నదంటూ అమెరికా సాగుబడి విస్తీర్ణాన్ని తగ్గించి వేస్తుంది.

ఈ విధంగా పెట్టుబడి దారీ వ్యవస్థలో తరుచు ఆర్థిక మాంద్యాలువచ్చి ఉత్పాదీర శక్తులు నిర్మూలన మైపోతాయి సోషలిస్టు సమాజంలో అలాంటవేవీ ఉండవు.

సోవియట్ వ్యవసాయ పద్ధతి నిరంతరం అభివృద్ధి చెందుతూ ప్రజల జీవన ప్రమాణాలను పెంపొంద జేసే పద్ధతి కృత పద్ధతి.

మేము వాస్తవ వాదులము, ఉత్పత్తి స్థాయిలో మాదేశం అమెరికా కంటే వెనుకబడి ఉన్నదన్న విషయాన్ని మేము గుర్తిస్తాము. జారు పరిపాలన ఫలితంగా వెనుకబాటు తనంలో ఉన్న దేశం మాచేతికి వచ్చింది. అంతేగాక మూడు అతివిధ్వంస పూరిత యుద్ధాలకు లకు మేము గురికావలసి వచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లోకూడా మేము ఇప్పుడు ప్రపంచం అంతట్లోకి వ్యవసాయంలో ప్రథమ దేశంగా ఉంటున్న అమెరికాను అధిగమించె లక్ష్యాన్ని మేము చేపట్టాము.

బలహీనతలను విస్మరించటంలేదు.

మేము మా లోని బలహీనతలను విస్మరించటం లేదు. కాని అబలహీనతలు సోషలిస్టు వ్యవస్థయొక్కలో పాల ఫలితంగా మాత్రం యేర్పడ లేదని గట్టిగా చెప్పగలం చివరికి నాజీ దండయాత్ర సహితం మాకైతల్లోని సమిష్టి సరళిని బలహీన పర్చలేక పోయింది. వ్యక్తిగత వ్యవసాయానికి అను కూల్యతను సాధించ లేకపోయింది. అనగా సోవియట్ రైతులు సోషలిస్టు వ్యవస్థ యొక్కలాభాలను అనుభవంద్వారా స్వయంగా తెలుసు కొనగలిగారన్న మాట.

కమ్యూనిస్టుల్లోని గొప్పతనం యేమిటంటే వారు తమలోపాలను ధైర్యంగా అంగీకరించి, వాటిని సరిచేసుకొనేందుకు శాస్త్రీయపద్ధతులను ఆలోచిస్తారు. ఈ సృజనాత్మక సూత్రాల ననుసరించే సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ యిటువంటి లోపాలను సరిదిద్దుకోటానికీ, వ్యవసాయరంగంలో పెట్టుబడి దారీ వ్యవస్థతో జరిపే పోటీలో ప్రథమస్థానాన్ని సాధించటానికి కొత్త పథకాలను తయారుచేస్తున్నది.

భిలాయ్ ఫ్యాక్టరీలో పది కొత్త ప్రమాణాల స్థాపన

భిలాయ్, ఏప్రిల్ 7

భిలాయ్ ఉక్కు యంత్రాగారానికి 1962 మార్చి ప్రమాణాల స్థాపన మాసం ఈ మాసంలో యంత్రాగారపు దాదాపు అన్ని శాఖల్లోనూ ఉత్పత్తి ఇదివరకటి మాసాల్లో కంటే ఎక్కువగా జరిగింది. పది నూతన ప్రమాణాలు స్థాపించబడ్డాయి. మార్చి మాసంలో 78,660 టన్నుల ఉక్కు, 93,546 టన్నుల దుక్క యినుము ఉత్పత్తి అయింది. ఇంతటి ఉత్పత్తి యిదివరకు యేమాసంలోనూ జరగలేదు.

88,363 టన్నుల ఉక్కు దిమ్మలు పోతపోయబడ్డాయి. రెయిల్, స్ట్రక్చరల్ మిల్లులు 26,705 టన్నుల రైలు బద్దీలు, స్ట్రక్చర్లను ఉత్పత్తి చేసాయి. మర్చంట్ మిల్లు 18,920 టన్నుల వస్తువులను తయారు చేసింది. బ్లూములు 76.848 టన్నులూ. బిల్లెట్లు 41,887 టన్నులూ తయారయ్యాయి. 91,498 టన్నుల బ్లాస్ట్ ఫర్నెస్ కోకుతో సహా 99 612 టన్నుల కోకు ఉత్పత్తి చేయబడింది. మార్చి 16వ తేదిన ఉక్కుకరిగించటంలో మూడు ప్రమాణాలు స్థాపించబడ్డాయి. మామూలుగా ఉక్కు 10-11 గంటల్లో కరిగింపబడుతుంది. అలాంటి 5 గంటల 25 నిముషాల్లోనే కరిగించబడింది. గత సంవత్సర 14వ త

ఈవారం గ్రహబలం

8-4-1962 మొదలు 14-4-1962 వరకు

గ్రహస్థితి

మేషంలో శుక్రుడు. మీన మేషాలలో రవి, కర్కాటకంలో రాహువు మకరంలో శని కేతువులు, కుంభంలో గురువు. కుంభ మీనాలలో కుజుడు. మీనంలో బుధుడు. వృషభ, మిథున కర్కాటక, సింహాలలో చంద్రుడు

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక.)

మీకు ప్రోత్సాహం కలిగించే సమయం. ఏవని ప్రారంభించినా ఎదురు లేకుండా సాగిపోతుంది. కొన్ని సందర్భాలలో అతిగా పోయి లేనిపోని తగాదాలు తెచ్చుకుంటారు. దేవతా కార్యాలకు చందాలు ఇస్తారు. ధన సంబంధమైన చిక్కులుండవు. లావాదేవీలు పర్దుబాట్లు చేస్తారు. వ్యవహారాలలో జయం పొందుతారు. ఎదురు చూస్తున్న శుభ వార్తలు అందుతాయి, నూతన వ్యక్తుల పరిచయాలు చేస్తారు. పై అధికారులు మీ కృషికి సంతోషపడతారు. మిత్రుల వ్యవహారాలలో మీరు మధ్య వర్తిత్వం వహించి రాజీ కృషి చేస్తారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. శుభ కార్యాలలో పాల్గొంటారు. మీ సలహాలకోసం కొందరు ఎదురు చూస్తూ ఉంటారు. విద్యార్థులు, రచయితలు శుభవార్తల కోసం ఎదురు చూస్తూ ఉంటారు. లోహములు, గనులకు సంబంధించిన లావాదేవీలు లాభించును. నూతన కాంట్రాక్టులు సంపాదించే కృషికి అధికారులు సహాయపడతారు. వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉండును. ఉద్యోగంలో శుభ ప్రయత్నాలు కలసి వస్తాయి. 10, 11 తేదీలలో గొప్పపనులు సాధించ కల్గుతారు.

వృషభం

(కృత్తిక, 2, 3. 4, రోహిణి, మృగశిర 1, 2)

ప్రస్తుతంలో ఏ ప్రయత్నాలు చేసినా అనుకూలించును, భాధ్యతలు పెరగడం వల్ల శ్రమ ఎక్కువగా ఉంటుంది. సుఖంగా కనపడదు. కొందరు అసూయాపరులు మీకు అడ్డుకగల దానికి ప్రయత్నించి మీముందు నిలువలేక విఫలులవుతారు, అధికారుల ప్రోత్సాహంటుంది. బంధు సహాయం లభిస్తుంది. స్థిరాస్తికి సంబంధించిన అగ్రిమెంట్లు వారప్రారంభంలో పూర్తి చేసుకోండి. కాంట్రాక్టు పనులలో మాట వస్తుందనే అనుమానాలు తొలగును. ఎంత శ్రద్ధగా చేసినా కొద్దిలోపాలు కన్పిస్తూ ఉంటాయి, విద్యార్థులకు అందోళన కల్గుతుంది. కుటుంబంలో వాగ్వాదాలు వచ్చి పర్దుకుంటాయి. ఆధ్యాత్మికచింతన అధికమవుతుంది. ఆర్థిక వృద్ధికి శ్రమవధి సాధిస్తారు. పండితులతో సద్గోష్టి జరుపుతారు. మధ్యవర్తిత్వం వంటి భాధ్యతలు పైన పెట్టుకోకండి. పాడిపంటలు తృప్తిగా ఉండును. ప్రయాణాలు చేస్తారు. కోర్టు కచ్చేరీ పనులు అనుకూలించును. వృత్తి వ్యాపారాలు అభివృద్ధికి కృషి చేస్తారు. ఉద్యోగంలో స్థానచలన సూచనలున్నవి. వారాంతమందు బంధు కార్యాలలో పాల్గొంటారు. విరోధాలు నష్టపరుస్తారు. స్పెక్యులేషన్ లో నష్టాలురావు.

మిథునం

(మృగశిర 3. 4. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3)

మీకు కాలం కాగున్నా మీ చుట్టూ ఉన్న గ్రహాలు మిమ్మల్ని ప్రశాంతంగా ఉండనియ్యవు. ఎన్ని చిక్కులు కల్గించినా మీ బుద్ధి బలంతో ముందుకు పోగల్గుతారు. మీరు ప్రతిమాటలు నమ్మి అనవసరపు భాధ్యతలు పైన పెట్టుకోవద్దు. బంధువుల వల్ల చికాకులువచ్చును. మీవల్ల సహాయం పొందుతూ మిమ్మల్ని నిందిస్తూ ఉంటారు. స్థిరాస్తికి సంబంధించిన కవుళ్లు కడపాలు పూర్తి చేయుటకు ఆటంకాలు వచ్చును. తొందరపాటు పనికిరాదు. ఉద్యోగంలో అధికారుల వల్ల మెప్పు సంపాదిస్తారు. భాగస్తులతో సంబంధించిన వ్యాపారాలు కలసిరావు. స్వంతంగా చేసుకునే వ్యాపారం, పదోన్నతి లైన్సు లాభించును. ప్రయాణాలు చేయడం మంచిది కాదు. కుటుంబ విషయాలలో చికాకు పడతారు. డబ్బు చేతికందినా ఖర్చులు సిద్ధంగా కనిపెట్టుకుని ఉంటాయి, దేవతా కార్యాలు, పూజలలో పాల్గొంటారు. గవర్నమెంటు ఆఫీసులకు సంబంధించిన పనులు చక్కచేసుకుంటారు. మీపనులు నెరవేరడానికి రహస్య మార్గాలు ఆలోచిస్తారు. 10, 11 తారీకులలో నూతన వ్యక్తుల పరిచయాలు చేస్తారు. ఉత్సాహం కల్గుతుంది.

కర్కాటకం

(పునర్వసు (4) పుష్యమి, ఆశ్లేష)

మీరు ఉత్సాహంతో పనులయందు మునుకుదనం చూపుతారు. కాలవ్యత్యాసంవల్ల కొద్ది ఆలస్యమైనప్పటికి పనులకు భంగంరాదు. మీ మాట చమత్కారంతో అందరిని మెప్పించగల్గుతారు. ఎటువంటివారినైనా మంచితనంతో మీదోవకు తిప్పుకుంటారు. గౌరవమర్యాదలు కాపాడుకుంటారు. డబ్బు ఇబ్బందులుండవు. ఏదోవిధంగా చేతులోకి పైకం వస్తూఉంటుంది. ఖర్చు అవుతూఉంటుంది. పూజలు, దేవతా దర్శనంచేస్తారు. బంధువులు లోపల పనిధంగా అనుకున్నా మీ ఎదుట నమ్రతగాఉంటారు. భాగస్తుల నడత మీకు తృప్తిగాఉండదు. వారి తప్పులు బయట పెట్టడంతో వారికి మీ మీద అసూయ ప్రారంభమౌతుంది. గవర్నమెంటుకు సంబంధించిన పెర్మిట్లు లైసెన్సులు సంపాదిస్తారు. యంత్రములు, వాహనముల అభివృద్ధికల్గుతుంది. కాంట్రాక్టు పనులు ప్రోత్సాహంగాఉండును. నూతన పనులు సంపాదిస్తారు. పాడిపంటలు అభివృద్ధిగాఉండును. వృత్తి వ్యాపారాలలో పోటీలు ఉన్నా అవి మిమ్మల్ని ఏమీచేయజాలవు. ఉద్యోగంలో అభివృద్ధి ప్రయత్నాలు చేస్తారు. 8 9లలో శుభ వార్తలువింటారు.

సింహం

(మఘ పుబ్బ, ఉత్తర 1)

మీమానాన్ని మీరు ప్రకటుకుతున్నా, ఓర్పులేని కొందరు అభాంగాలువేసి అవమాన పరచాలని చూస్తారు. మీరు సమయం కనిపెట్టి సరియైన చర్యలు తీసుకోవడంతో వారి ఆటలు కడతాయి. మీరు ఎవరిని లక్ష్యంచేయకుండా పనులు నిర్వహించుకుంటారు. కొన్ని సందర్భాలలో ఉద్రేకం కలిసంఘటనలు వచ్చును. జాగ్రత్తగా ఉండడం మంచిది కోర్టు కచ్చేరీలలో జయంపొందుతారు. బాతృవర్గబంధువులకు సహాయంచేయవలసివస్తుంది. ఆదాయానికి మించిన ఖర్చులవుతాయి. స్పెక్యులేషన్ లాభించదు. యంత్రములు, వాహనములవల్ల ఖర్చులు పెరుగుతాయి. స్థిరాస్థికి సంబంధించిన పనులకు ఆటంకాలు వచ్చును. కాంట్రాక్టుపనులలో బిల్లులు నత్తలానికి లాక ఇబ్బందిపడవలసిఉంటుంది. పాడి పంటలు తృప్తిగాఉండవు. కుటుంబంలో అనారోగ్యాలు, అభిప్రాయ భేదాలు కలుగును. సంఘ కార్యాలలో ప్రస్తుతం శోక్యం కలుగచేసుకోడం అంతమంచిది కాదు. మీరు ఎదురుచూస్తున్న శుభ వార్తలందుతాయి. వృత్తివ్యాపారాలలో ప్రయాస పెరుగుతుంది. ఉద్యోగం మామూలుగా సాగిపోతుంది.

కన్య

(ఉత్తర 2,3,4. హస్త, చిత్త 1,2,)

మీ ప్రయత్నానికి లోటుండదు: ఎంత ప్రయాసపడినా ఫలితం కనబడదు. దురుశాళవల్ల స్పెక్యులేషన్ లోదిగి నష్టితో ఉన్న డబ్బు పాడుచేసుకుంటారు. మీ నడత తొందరపాటుకు కుటుంబంలో వారు వ్యతిరేకిస్తారు. చాలితో మనస్తాపాలువచ్చును. స్నేహితులకోసం మీ శక్తి సామర్థ్యాలు వినియోగిస్తారు. ఉపకారంచేశా మన్నసంతోషమేకాని, మీకు వచ్చే ఫలితం సున్న. అధికారుల వంటి పెద్దలతో భాగ్యవాదాలు వచ్చును. వారాంతమందు మిత్రుల్ని అర్థంచేసుకొని వారియందుండే దురభిప్రాయాలు మారుతాయి. విద్యావ్యాసంగాలలో చేసిన కృషి ఏమవుతుందో అని ఆందోళనపడతాయి. స్థిరాస్థికి సంబంధించిన వ్యవహారాలలో దాయాదులతో తగవులురావచ్చు. భ్యాజ్యాలకు దూరంగా ఉండండి. పాడిపంటలు మందంగా కనపడును. సుఖముండదు. పైరాగ్యం విసుగుదలచెందుతారు. రాజకీయ ప్రసక్తికిపోకండి. వృత్తి వ్యాపారాలలో చాకిరిపండుగ అవుతుంది. ఉద్యోగంలో అశాంతివల్ల శెలవుతీసుకుంటారు. వారాంతమందు కొంత మేలు కల్గుతుంది.

తుల

(చిత్త 3.4. స్వాతి. విశాఖ 1,2,3)

అప్పుడప్పుడు అయోచితంగావచ్చే వ్యతిరేకతలను సవరించుకుంటూ ముందుపోగల్గుతారు. మీ పలుకుబడితో ఎటువంటివారినైనా చేతిలోచేసుకుంటారుమీ సహాయంకోరుతూ కొంతమంది మీ వెంబడిపడతారు. పై వ్యవహారాలతో స్వంతపనులు అశ్రద్ధచేస్తారు. బాకీలు వసూళ్ళకు దూరప్రయాణంచేయవలసి ఉంటుంది. భాగస్తులతో ముఖ్యవిషయాలు చర్చిస్తారు. కొద్ది అభిప్రాయ భేదాలువచ్చినా చివరికి మీ మాట ఆమోదిస్తారు. సంఘ కార్యాలలో భాధ్యతలు పెరుగుతాయి. ఖర్చులు ఎక్కువగాఉంటాయి. కుటుంబంలో ఆనందంగాఉంటుంది. పిల్లల ఆరోగ్యం తృప్తిగాఉండదు. లలితకళల పోషణయందు అభిలాష పెరుగుతుంది. విద్యార్థులు శుభవార్తలకోసం ఎదురుచూస్తూ ఉంటారు. బంధువుల శుభకార్యాలలో పాల్గొంటారు. మీకింద పనిచేసే నౌకర్లు ఒకరిమీదఒకరు చాడీలుచెప్పుకుంటారు. ఎవరిమాట నమ్మడమా అని మీరు తికమకలుపడతారు. వృత్తివ్యాపారాలలో క్రమాభివృద్ధి కల్గుతుంది. ఉద్యోగంలో భాధ్యతలు పెరుగుతాయి.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

నూతన ఆలోచనలుకల్గి పాటిని అసులలో పెట్టడానికి పెద్దలతో సంప్రదింపులుజరుపుతారు. మీ మంచితనంతో బంధుమిత్రులలో గౌరవంపొందుతారు. మీ శ్రేయోభిలాషులు మీకు తోడ్పాటుగాఉంటారు. వార ప్రారంభంలో విందులు, ప్రయాణాలలో పాల్గొంటారు. అధికారులవల్ల కావలసినపనులు నెరవేరుతాయి ఉపకారబుద్ధి పెరుగుతుంది. కాంట్రాక్టులు. అగ్రిమెంట్లు పూర్తి చేస్తారు. బంధురాకవల్ల ఉత్సాహం కల్గుతుంది. సాధ్యమైనంతవరకుపొగడ్తలకు పొంగిపోయి పెద్ద భారాలు నెత్తినిపెట్టుకోవద్దు. ఆదాయానికి లోటుండదు. పిల్లల ఆరోగ్యాలకు, వైద్యఖర్చులకు ఎక్కువగా వ్యయం చేయవలసివుంటుంది. భాగస్తులతో అభిప్రాయభేదాలువచ్చినా మీ మాట గెలుస్తుంది వివాదాలలో మీచేయిపైన ఉంటుంది. వ్యవసాయవృద్ధి ప్రయత్నాలు చేస్తారు. కాంట్రాక్టు పనులు ఉత్సాహంతో జరుపుతారు, సంతోష వార్తలువింటారు. కుటుంబంలో దేవతా కార్యాలుజరుగుతాయి వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ముందుకు నడుస్తాయి. ఉద్యోగం సంతోషంగా జరిగిపోతుంది, 10,11లలో సందలురావచ్చు

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ1)

మీ సహాయంవల్ల అందరూ బాగుపడతారు, మీపై అధికారుల కష్టసుఖాలలో పాల్గొంటారు ట్రాన్సఫర్లు, వారు దూరప్రయాణంచేయడంజరుగుతుంది. భాగస్తులలో ఒకరికి అనారోగ్యంచేయ అవకాశాలున్నవి. స్వంత విషయాలలోకంటే పైబాధ్యతలు ఎక్కువగాఉంటాయి. పిల్లలనుగురించిన పరిజ్ఞాఫలితాలకోసం ఎదురుచూస్తూ ఉంటారు. పండితులస్వాగతం లభిస్తుంది. సంఘంలో వలుకుబడి పెరుగుతుంది. డబ్బు ఇబ్బందులుండవు. ఇతరులసహకారం ఖర్చులుచేస్తారు. నూతన విషయాలు తెలుసుకుంటారు. కోర్టు వివాదాలు వాయిదా వేయించుకోండి. కుటుంబంలో సంతోషంగా గడిచిపోతుంది. కాంట్రాక్టుపనులు ఎంతశ్రద్ధగాచేసినా అధికారులవద్దమంచి కొద్ది ఆక్షేపణలు వచ్చును. దానివల్లవచ్చే నష్టాలులేకపోయినా చేసినపనే తిరిగిచేయవలసి వస్తుంది. భూములు, గృహముల అభివృద్ధికి కాలవ్యత్యాసాలవల్ల ఆటంకాలు వచ్చును. దైవ ప్రార్థనలలో పాల్గొంటారు. వృత్తివ్యాపారాలు మీరు శ్రమపడే కొద్ది లాభాలు పెరుగుతాయి. ఉద్యోగంలో తీరికఉండదు. వారాంతమందు గర్వశోకంలో నలత చేస్తుంది. త్రివ్వట ఎక్కువగాఉంటుంది.

మకరం

(ఉత్తరాషాఢ 2,3, 4, శ్రవణ, దనిష్ట 1, 2)

మీలో ఉన్న సందేహాలు తీరి ఉత్సాహం ధైర్యం పెరుగుతుంది. ఆటంకాలు కన్పించినా వాటిని లెక్క చేయకుండా ముందుకు పోతారు. మీరు వదుల్చుకున్న కొద్ది, మిత్రుల భారాలు వచ్చి పడతాయి. మాట నిలబెట్టుకోడానికి శ్రమ పడతారు. ఖర్చులకు అవసరమైన డబ్బు సమయానికి అందుతుంది. మీ మాటకు విలువ పెరుగుతుంది. కుటుంబ వృద్ధి కల్గుతుంది. సంతానం కూచనలు కొందరికి కల్గును. గవర్నమెంటుతో రావలసిన పనులు మీమాట చమత్కారంతో చక్క చేసుకుంటారు. అప్పుడప్పుడు భయోత్పాతం కల్గించే పీడకలలు వస్తాయి. ఒక మిత్రునికి సహాయం చేయడానికి ప్రయాణాలుచేస్తారు. వార మధ్యలో అనుకూల వార్తలు వింటారు. అధికార్ల ఆదరాభిమానాలు సంపాదిస్తారు. కాంట్రాక్టు పనులలో పెట్టుబడులు పెంచుతారు. మీకు రావలసిన బిల్లులు వసూలవుతాయి. స్థిరాస్తికి సంబంధించిన పనులు అనుకూలించును. బంధువులతో కొద్దిగా అభిప్రాయ భేదాలు వచ్చును. వాహనముల ప్రయాణాలలో ప్రమాదాలు రాకుండా జాగ్రత్త పడండి. వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలుంటాయి. ఉద్యోగంలో స్థాన చలన సందేహాలు కల్గును.

కుంభం

(ధనిష్ట 3. 4. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

మీరు సదుద్దేశంతో పనులు చేస్తారు. కాని కాలం కలసి రానందువల్ల అడ్డంకులు ఎదురౌతూ ఉంటాయి. వది మందిలో మంచి పేరు తెచ్చుకోవాలని తంటాలు పడతారు. మీ మిత్రులే మీకు శత్రువులవుతారు. మీ అంతర్యాలు ఎవరికి తెలియకుండా గుప్తంగా ఉంచుకోవడం మంచిది. భారీ పనులు తలపెడతారు. వార ప్రారంభంలో ఉన్న ఇబ్బందు క్రమంగా తొలగి అన్ని విధాలా శుభత్వం కల్గుతుంది. యంత్రములు వాహనముల వల్ల ఖర్చులు పెరుగుతాయి. రావలసి పెద్ద మొత్తాలు చేతికందుతాయి. పట్టుదలవల్ల కోర్టు వ్యవహారాలకు పోవలసి వస్తుంది. సాహసం పెరుగుతుంది. కనీపన్ బేరాలు లాభించును భూములకు సంబంధించి కవుళ్లు కడపాలు పూర్తి చేస్తారు. కాంట్రాక్టు పనులలో వివాదాలు వచ్చి, మీబుద్ధి కుశలత వల్ల సర్దుబాటు అవుతాయి. కుటుంబ విషయాలలో కొంత మేలు కనపడుతుంది. పాడిపంటలు మామూలుగా ఉండును. వృత్తి వ్యాపారాలలో పోటీలను లక్ష్యం చేయకుండా ముందుకు పోగల్గుతారు ఉద్యోగంలో వారాంతమందు అనుకూల వార్తలు వచ్చును.

మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర. రేవతి)

మీకు డబ్బుకు, పలుకుబడికి లోపముండదు. పెద్దలను గౌరవించడానికివారి అభిమానం సంపాదించడానికి డబ్బు ఖర్చుచేస్తారు. రావలసినబాకీలను నిష్టూర్యంగా మాట్లాడుతారు. విరోధాలు వచ్చినా లెక్కచేయరు. కోపం, విసుగుదల పెరుగుతుంది. కుటుంబవిషయాలలో బయట కల్గిన చికాకు భార్యా పిల్లలమీద చూపుతారు. కోర్టు కచ్చేరీ వ్యవహారాలు వారాంతముందు అనుకూలించును. భూములు. గృహముల అభివృద్ధికి సంబంధించిన ప్రయత్నాలకు పోటీదారులుంటారు. సాంకేతిక, నిపుణులకు, బ్యాంకులకు సంబంధించినవారికి తీరికఉండదు, పనులభారాలు పెరుగడంతో తొడివారితోను, నౌకర్లపైనా నిష్ఠూర్యంగా మాట్లాడుతారు. భాగస్తులతో పెట్టు బడుల ఆలోచనలు చేస్తారు, త్రివ్వటఎక్కువగా ఉండును, పై ఉరినుంచి ముఖ్యమైన వార్తల కోసం ఎదురుచూస్తూ ఉంటారు, శరీర ఆరోగ్యంచెడకుండా జాగ్రత్తపడండి, దానధర్మాలు చేస్తారు. వృత్తి వ్యాపారాలలో ముందువెనుకలు ఆలోచించకుండా వరుగెత్తుతారు. ఉద్యోగంగౌరవంగా సాగిపోతుంది.

మీ ప్రశ్నకు జవాబులు

ఎం. చం. (అమరాబాద్) పైరాగ్యముతో పోయినాడు. మూడు మాసముల లోపల రాగల సూచనలున్నవి.

జా. సు. కుమారి (అమరాబాద్) మీకు సంగీతము, విద్యవచ్చును. జీవితము ఆదర్శ ప్రాయముగ ఉండును.

జి. ల. కాం. శర్మ (వివేకనగర్) మీకు జూన్ నెలలో నూతన ఉద్యోగము దొరుకును.

సో. బు లింగం (అమరాబాద్) మీ జీవితము పేరు ప్రతిష్టంతో సుఖముగా జరుగును.

వా. రాం చం. రెడ్డి (గోపాలరావుపేట) ప్యాసవుతుంది.

య రామయ్య (ఇబ్రాహీం పట్నం) సైనంవత్సరము మీ బాధలు తీరి అన్ని విధముల అభివృద్ధి కనపడుతుంది.

జి బాలయ్య (మహబూబ్ నగర్) మీ పైకము కొద్ది శ్రమమీద వసూలవును.

క. గంగాధర్ (ఎల్లారెడ్డి) పరీక్ష ప్యాసవుతుంది

డి రా శర్మ (గవర్నరుపేట) పరీక్షలో జయము కల్గుతుంది.

వ. జ. రావు (విజయవాడ) మీకు యీసంవత్సరంగవర్నమెంటు నౌకరీ దొరుకుతుంది.

టి. వ రావు(శికింద్రాబాద్)మీకు యీ సంవత్సరం ఉద్యోగం వివాహం జరుగును భార్య చామనచాయ రంగు గల్గి బుద్ధిమంతురాలుగా ఉండును.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు ....
ప్రశ్న ....
పుట్టినస్థలము పేరు.... ....
సమయము ....
పుట్టిన తేది ....
విలాసము ....

ప్రజారోగ్య ఇంజనీరింగ్ పరిశోధనా సంస్థవారు గ్రామీణ ప్రాంతాలలో త్రాగేనీటిని శుభ్రంచేయటానికి క్రిమిసంహార ఔషధాలను బావులలో వేస్తున్న దృశ్యం.

'నిర్మాణ కృషికి అంకితం కావాలి'

గోవా ప్రజలకు రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

నిర్మాణ కార్యక్రమ దీక్ష దక్షులు కావలసిందిగా గోవా ప్రజలకు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడొక సందేశంలో విజ్ఞప్తి చేశారు.

గోవాలో హిందీ ప్రచారానికి కృషి చేయాలని కూడా ఆయన తన విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

గోవా పరిస్థితులు క్రమేపి మామూలు స్థాయికి వస్తున్నందుకు రాష్ట్రపతి హర్షం వెలిబుచ్చారు.

ఢిల్లీలో గోవా సమాచార కేంద్రానికి ఇటీవల వరకు ప్రధానాధికారిగా ఉన్న శ్రీ చంద్రకాంత్ కేనికి ఈ సందేశం అందజేయ బడింది.

ఉప్పుపరిశ్రమకు ప్రభుత్వం తోడ్పడాలి

—*—

బందరు ఉప్పు ఉత్పత్తిదారుల అభ్యర్థన

మచిలీపట్నం, ఏప్రిల్ 6

బందరు చిలకలపూడి. కరఅగ్రహారంలోని ఉప్పుఉత్పత్తిదారులు సమావేశమై ఉప్పుపరిశ్రమకు ప్రభుత్వము వారు రవాణాసౌకర్యముల వాగన్లు సరఫరా విద్యుచ్ఛక్తి సరఫరాలు కలిగించి ప్రోత్సహించవలసిందిగాకోరుతూ తీర్మానించారు.

బందరు రైలుకాస్సింగునుండి కరఅగ్రహారంవరకు ప్రధానరహదారిగా రోడ్డు వేయుటకు హారాదారులు వసతి కల్పించుటకు ప్రతిపైకు నుండి ఎకరాకు రు 25 లు చందాగా యివ్వాలని కూడా తీర్మానించారు.

ఈ సమావేశమునకు శ్రీ కె. వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతవహించారు సభను ప్రారంభిస్తు శ్రీ వి. యస్. దాసుగారు ఈ ప్రాంతంలో సుమారు వందమంది ఉప్పు ఉత్పత్తిదారులున్నారనీ 2 లక్షల రూపాయలలో. 600 మంది ఈ పనివారలతో వ్యాపారాన్ని చేస్తూ 2 లక్షల బస్తాలు ఉత్పత్తిచేస్తున్నారని ఉప్పు రవాణా చేయుటకు రవాణాదారి సౌకర్యాలు లేక ఉత్పత్తిదార్లు చాలా నష్టపడుతున్నారనీ అన్నారు. శ్రీయుతులు బత్తిన ఆదినారాయణ యం. వీరయ్యగార్లు ఉప్పు ఉత్పత్తిదార్ల సమస్యలను గురించి ప్రసంగించారు

తరువాత జరిగిన ఎన్నికలలో శ్రీ రేమిటాబాబులు అధ్యక్షులుగాను ఉపాధ్యక్షులుగా శ్రీ కొట్టపూడి పాపారావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. వెంకటేశ్వరరెడ్డి, సహాయకార్యదర్శిగా శ్రీ షేక్ బాషా. మరి ఆయిదుగురు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నిక యింది. (స్వ. వి.)

మధ్యప్రదేశ్ డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ మరణం

—*—

నాగభూమిలో జరిగిన ప్రమాదంలో

భోపాల్ ఏప్రిల్ 6.

నాగభూమిలోని, భోపాలు కు సుమారు 25 మైళ్ళ దూరంలోవున్న భోపాలు పేటి ఉదయం బాబాగోడులో కరిగిన బస ప్రమాదంలో, మధ్యప్రదేశ్ డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ జి. యస్. తోవార్ మరణంలో ప్రమాదం జరుగు వివరాలు ఇంకా అందలేదు. మధ్యప్రదేశ్ ప్రత్యేక సాయుధదళం ఆధ్వర్యంలో ఉన్న శ్రీతోవార్ నాగభూమిలో పనిచేస్తున్న మధ్యప్రదేశ్ దళములు తమకు కావలసిన సత్వరమే వారంలో అక్కడికి వెళ్ళారు.

దెబ్బలాట నవ్వులాట

(శివ పేజీ తరువాయి)

దేరింది .... దాని కదుపుకు ట్రంక్ కొంచెం కొంచంగా ముందుకు జరగడం మొదలు పెట్టింది. ఉండీ ఉండీగి ఈ వడ్డీ సోదరుడు దానిని రైట్ చేస్తున్నాడు క్రమేపి ట్రయిన్ స్పీడ్ పికప్ చేసింది. ఆ స్పీడు తో పాత్రుటుంక్ జర్క్ పికప్ చేసింది, క్రింద పడడానికి సిద్ధంగా ఉన్న ఆ ట్రంక్‌ని పడిపోకుండ వుండటం కోసమని కోపంతో కూడిన చికాకుతో గట్టిగా వెనక్కి త్రోశాడు. ఆ త్రోపుతో మన్నచి ఆ బోడ గుండును గట్టిగా ఢీకొట్టింది ట్రంక్. పాపమా బెంగాలీ బాబుకి కన్నీరు తిరిగింది నిద్రలోనుండి తత్తరపడుతూ లేచి ఏమే మో అంటు అంటు కసరడం .... మొదలు పెట్టాడు హిందీలో.

అతడి ప్రతిమాటకు కూడ జవాబిస్తున్నాడు (హిందీలోనే) వడ్డీ అతడు ఉత్తర హిందు స్థానీలోపలాగహిందీయే ప్రాంతీయభాష. దానికి సాయం రాజభాషగా కూడ చేయబోతున్నాడు. పైగా ఎస్. ఎస్. ఎల్. సి లోహిందీని కంపల్ సరీ సబ్జెక్ట్‌గా చేశారు. కాబట్టి హిందీలో కొంత ప్రవేశం సంపాదించు కోవటం మంచిదని వారి సంభాషణ (నాకు అర్థం కాకపోయినా సరే) వింటున్నాను క్రమేపి వారి సంభాషణ దెబ్బలాటక్రింద మారింది.

నాకు హిందీ అంతగ రాదు. నేర్చుకోవాలని అంతగ ప్రయత్నించుకోలేదు. గూడ అసలు తూ॥ గో॥ జిల్లావాడి బయటకుపోయిన పాపాల్ని ఎప్పుడూ లేదు. ఒక సారిగా స్టేటులు దాటిబయలు దేరవలసి రావడంతో ఎందుకయినా మంచిదని ఒక్క స్నేహితుని దగ్గర వాలుగు హిందీముక్కలు నేర్చుకున్నాను. తరుచుగా సంభాషనలు చెస్తు ఉంటే మాట్లాడడం అలవాటవుతుందన్న మిత్రుని సలహా అక్షరాల పాటింపవలసి వారితో సంభాషణకు ఉద్యుక్తుడనయ్యాను.

"భాయ్! హమ్‌లోగ్ భాయి భాయి హై! .... భాయి భాయి కే బీచ్ లడాయి కర్నేసే క్యా లాభ్ హై .... క్యాహువా!" అని అడిగాను. ఈ మాట నా స్నేహితుడేనాచేతబట్టీపట్టాడు.... అదేమాటను చాలా హుందాగా అంటు సంభాషణ కువ్రమించాను.

వారిద్దరూ పరస్పరం ఏదో చెపుతున్నారు. నాకు వారిద్దరూ ఏం చెపుతున్నారో కూడా అర్థంకాదు. కాని ఒకరి మీద ఒకరు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలుసు. వారు చెపుతున్నది. అంత జాగ్రత్తగా వింటున్నట్లు నటిస్తు....హా ....అబ్బా....అవుర్ క్యా హువా వా.... క్యాలోలా...." ఈ మొదలయిన మాటలను మధ్యమధ్య అంటున్నారు వారిద్దరు ఏదో హిందీలో చెప్పుకుపోతున్నారు.

కొద్దిసేపు ఓపికగా వినివిని "బహుత్ పసంద్ హై....తుమ్‌దోనోదుమ్‌దరభాఖర్ బాగ్ జావో"అన్నాను....ఇది కూడ నా స్నేహితుడే చెప్పాడు. అయితే దాని యదార్థ అర్థాన్ని మాత్రం చెప్పకుండ మరో అర్థం చెప్పాడు. దెబ్బలాట అనంతరం దానిని ఎక్కడ బడితే అక్కడ ఎప్పుడుబడితే అప్పుడు నిరబ్యంతరంగా ఉపసంహరణ వ్యాఖ్యాంగా వాడవచ్చు అన్నాడు. అందుచేత నేను అమాయికంగ ఆవా క్యాన్ని ఉపయోగించాను.

అంతే వారిద్దరూ తమ తమ దెబ్బలాటను మరచిపోయి నామీద విరుచుకు పడ్డారు.

హిందీలో పైపైమంటు వారు అరవడం మొదలు పెట్టారు. నేను మరోసారి మరోసారి అదే మాటకు వారికి జవాబుగ అనడం చూసి వారికి మరికోపం వెచ్చిపోయింది. వొళ్ళు తెలియని ఆవేశంలో నన్ను కొట్టడానికి సిద్ధపడ్డాడు. ఇంతలో నాకు ఎదురుగా బెర్తుమీద కూర్చున్న ఒక కాలేజీ యువకుడు తనంతటగా తాను కల్పించుకొని వారిద్దర్ని ఉపసంహరించి, నన్ను ఇంక అమిటను ప్రయోగించ వద్దన్నాడు....

"ఎందుకని...." ప్రశ్నించాను.

అతడు ముడుచుకొని వచ్చిన దారినే పారిపో అన్న అర్థం వస్తుంది. మీకు హిందీ బాగ రాదు సగం సగం తెలుసు కోవడం వాల అనర్థాలకు దారితీస్తుంది. ఆఫ్ సాలడ్ ఈస్ డేంజర్....యు హేవ్ హాకెసేడు హాఫ్ నాలడ్జిఇన్ హిందీ...." అని ఆంగ్లేయ యొక్క పూర్తి అర్థాన్ని ఆంగ్లంతో వాఖ్యానించాడు.

ఈ సంఘటనకు కంపార్టు మెంటులోని రారందరూ పకపక నవ్వుతే. అనుకోకుండ పచ్చి వారిద్దరు దెబ్బలతినకుండ నన్ను కాపాడినందుకు ఆ కాలేజి యువకునికి పరిస్థితులోని కృతజ్ఞత చెప్పుకున్నాను.

ట్రయిన్ ఖుర్దా రోడ్డును చేరింది ఒక్కసారుకున బయటకు ఉరికాను ఇన్టర్వ్యూలో అదృష్టం గలిగినక పోయిన దెబ్బలు తినకపోవడం అదృష్టమనుకుని నా అదృష్టాన్ని అభినందించ కుండా ఉండలేక పోయాను.... ఒకవాడు దెబ్బలాడకు దారి తీసిన యీ సంఘటన చేడు తలచుకుంటు నవ్వులాటగ ఉంటుంది నాకు.

చిత్రభూమి

శివాజీ గణేశన్ అమెరికా పర్యటన

వాషింగ్టన్, ఏప్రిల్ 7

బుధవారం నాయంతం అమెరికా చుట్టుకొంటున్న సినిమా నటుడు శ్రీ శివాజీ గణేశన్ రెండు నెలల పాటు పర్యటించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు ఆయన అమెరికా సందర్శించటానికిదే తొలిసారి

అమెరికా విదేశీయ వ్యవహారాల్శాఖ గ్రాంటుతో శ్రీ శివాజీ గణేశన్ పర్యటిస్తున్నారు. న్యూయార్కు ఐడిల్ వైల్డ్ విమానాశ్రయంలో ఆయనను విదేశాంగ శాఖాధికారులు కలుసుకుంటారు. వెంటనే శ్రీ గణేశన్ వాషింగ్టన్‌కు బయలుదేరుతారు.

వాషింగ్టన్ నేషనల్ ఏర్‌పోర్టులో విదేశాంగశాఖ ప్రతినిధులతో పాటు, అమెరికన్ కౌన్సిల్ ఆన్ ఎడ్యుకేషన్‌కు చెందిన డాక్టర్ ఫ్రెడరిక్ మాన్ గోల్డ్ ఆ నటుడి స్నేహితుడు వాయిస్ ఆఫ్ అమెరికా తమిళ ఎడిటరూ అయిన శ్రీ పి. చిన్నరాజ్ శ్రీ గణేశన్‌కు స్వాగతమిస్తారు.

శ్రీ గణేశన్ అమెరికా పర్యటన కార్యక్రమాన్ని శ్రీ మాన్ గోల్డ్ ఏర్పాటుచేస్తున్నారు. ఆ ప్రసిద్ధనినిమా నటుడు వాషింగ్‌టన్‌లో మూడు రోజులుమాత్రమే ఉంటారనీ, ఉన్న కాసేపు ఉపిరిసలపని కార్యక్రమాలు ఉన్నవనీ శ్రీమాన్ గోల్డ్ ఒక పత్రికా విలేఖరిలో చెప్పారు మోషన్ పిక్చర్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా ప్రెసిడ